www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 254 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3 బుధవారం, డిసెంబర్ 2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 254 | Rangareddy | Editor : Yela.Purushotham | 3 Wednesday , December 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## భారత్ యాత్ర ఢిల్లీ సే ఢిల్లీ తక్" పోస్టర్ ఆవిష్కరణ



**హైదరాబాద్ డిసెంబర్ 2:** భారత వినియోగదారుల సమాఖ్య వినియోగదారుల అవగాహన భారత్ యాత్ర 2025ఢిల్లీ సే ఢిల్లీ తక్ ప్రత్యేక ఉన్నత స్థాయి సమావేశం హైదరాబాద్ లో జరిగింది .జాతీయ జిసి సభ్యురాలు డాక్టర్ హరిప్రియ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సెల్వరాజ్ జీని ముఖ్య అతిథిగా మరియు గౌరవ అతిథులుగా హాజరైనారు. డాక్టర్ ఈ సందర్భంగా అమితా రాణి మామ్ లోక్ అదాలత్ సభ్యురాలు, తెలంగాణమీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు మరియుసిఈఓ, డాక్టర్ అశ్విని అమరేశ్వర్ - వ్యవస్థాపక అధ్యక్షురాలు అసోసియేషన్ ఆఫ్ బిజినెస్ లీడర్స్ దేవకి తారా మామ్, జనరల్ సెక్రటరీ లతో కలిసి వినియోగదారుల అవగాహన భారత్ యాత్ర ఢిల్లీ సే ఢిల్లీతక్" పోస్టర్ డాక్టర్ సెల్వరాజ్ ఆవిష్కరించారు.. .వినియోగదారుల హక్కులనువిస్తృతంగా వ్యాప్తి చేయాల్సి న అవసరం ఉందని డాక్టర్ అమిత అన్నారు. సాధారణ సమాజం నుండి ఉన్నత సమాజానికి తిరిగి పొందే అవకాశం ఉందని, న్యాయ నిపుణుల ప్రాముఖ్యత మరియు వినియోగదారుల అవగాహనకు వారి సహకారంగురించి డాక్టర్ అశ్విని అమరేశ్వర్ మాట్లాడారు. మరింత ఎక్కువ మంది వినియో గదారులఅవగాహన కోసం మంచి పరిజ్ఞానం కలిగిన బృందం ఏర్పడటం అవసరమని శ్రీమతి దేవకి తారా అన్నారు. సీపీ చట్టం 2019 యొక్క అధికారం మరియు బాధ్యతల గురించి సెల్వరాజ్ జీవివరించారు. డాక్టర్ హరిప్రియ "కన్స్యూమర్ అవేర్నెస్ భారత్ యాత్ర ఢిల్లీ సేఢిల్లీ తక్" యొక్క ప్రాముఖ్యత గురించి కృతజ్ఞతతో మాట్లాడారు. మా జాతీయచైర్మన్ డాక్ట ర్ అనంత్ శర్మ జీ, జాతీయ అధ్యక్షు రాలు ప్రీతి పాండ్యా జీ, మా గౌరవనీ య వైస్ చైర్మన్ డాక్టర్ అరుణ్ జీ, సీనియర్ నేషనల్ జిసి సభ్యులు రాష్ట్ర ఈసీ, రవీందర్ రెడ్డి మరియు సిసిఐ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు వెంటనే అమలు చేయాలి

- **గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటా.. ఎంపీ ఈటల**



**మేడ్చల్ మల్కాజిగిరి డిసెంబర్ 2 (నగరనిజం న్యూస్ ):** గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు వెంటనే అమలు చేయాలనీ,గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటానని .. ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చేరించారు.జవహర్ నగర్ డంప్ యార్డ్ ను బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకనాడు జనాలు లేనప్పుడు డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ లో ఏర్పాటు చేశారు. అప్పుడు 300 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది 10 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. దమ్మాయిగూడ జవహర్ నారపల్లి ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు ఈ డంపింగ్ యార్డు వల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు.. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ కొనసాగడం దుర్మార్గం. బీజేపీ కొట్లాడడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేస్తే.. అప్పటి ప్రభుత్వం 2017 లో నగరం నాలుగు మూలలా చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అఫిడవిట్ దాఖలు చేసింది కానీ చేయలేదు. 2021, 22, 25 మూడుసార్లు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంది. చెత్త లారీలు కప్పు లేకుండా తిరగడం వల్ల ప్రజలమీద ఆ చెత్త పడుతుంది. ఇక్కడ నివసించే లక్షల మంది ప్రజలు ఇళ్లలో, ఫ్యాక్టరీలో పని చేసి బ్రతికే కడు పేద ప్రజలు. వారు కష్టపడి సంపాదించే ప్రతి పైసా హాస్పిటల్ కోసం ఖర్చు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు. వాసనతో శ్వాసకోశ వ్యాధులు, కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయి. చివరికి పిల్లలు కూడా పుట్టడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా.. ఈ ప్రభుత్వం పేద ప్రజల రక్తం తాగుతుందని విమర్శించారు.. ప్రజల జీవితాలతో చెలగాటమడుతుంది.నేను ఎంపీ అయ్యాక ప్రభుత్వానికి మొర పెట్టుకున్న కూడా పట్టించుకోవడం లేదు. నగరం నాలుగు మూలలా డంపింగ్ యార్డులు స్ప్రెడ్ చేయమని కోరాం అయినా వినడం లేదు.గ్రామస్థులు ఆక్సిడెంట్స్ తో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రజలు ఎవరైనా అడ్డుకుంటే డ్రైవర్లతో దాడులు చేయిస్తున్నారు. శంకర్ అనే యువకుడు మీద దాడి చేశారు. సమస్య పరిష్కారం చెయ్యకపోతే, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయకపోతే చూస్తూ బీజేపీ ఊరుకోదు అని హెచ్చరించారు. గతంలో ఇక్కడ ఎంపీ గా పనిచేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాడు, ఆయనకు ఇక్కడి ప్రజల బాధలు తెలుసు సమస్య పరిష్కరిస్తాం అనుకున్నాం అయినా పరిష్కారం కావడం లేదు. తీవ్రంగా హెచ్చరిక చేస్తున్నా..ఒకే దగ్గర చెత్త వేయవద్దు. ఇక్కడ ఉన్న గుండ్ల చెరువునుండి ఎదులాబాద్ చెరువు వరకు అన్ని చెరువులు కలుషితం అయ్యాయి. మూసీ కెమికల్ కంటే ఇది ప్రమాదకరం. భూగర్భ జలాలు కూడా విషపూరితం అయ్యాయి.ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేసారు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటా. పార్లమెంట్ సమావేశాల తర్వాత ఇక్కడి ప్రజలతో ఉద్యమ కార్యక్రమం మొదలు పెడతాం అని ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించారు.

## ఇక దేశంలోని హైవే నెట్‌వర్క్‌లో ప్రయాణం సురక్షితం

- **కొత్త మొబైల్ ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి**
- **నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రిలయన్స్ జియోతో ఒప్పందం**



**న్యూ ఢిల్లీ డిసెంబర్ 2 (నగరనిజం న్యూస్ ):**దేశంలోని హైవే నెట్‌వర్క్‌లో ప్రయాణం సురక్షిత ంగా మార్చే లక్ష్యంతో కొత్త మొబైల్ ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఎంవోయూ ప్రకారం.. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, పొగమంచు, రోడ్లపైకి పశువులు, సడెన్ డైవర్షన్స్ వంటి ప్రమాదకర ప్రాంతాల సమాచారం ఇకపై నేరుగా మొబైల్‌కు పంప నున్నారు. ఈ వ్యవస్థతో కొత్తగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. మొత్తం వ్యవస్థ జియో ప్రస్తుత 4జీ, 5జీ టెలికాం ఫెసిలిటీపై ఆధారపడి నడుస్తుంది. ప్రయాణికులు ఎస్ఎంఎస్, వాట్సాప్, హై ప్రయారిటీ కాల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు స్వీకరిస్తారు. దాంతో ప్రయాణికులు తమ వాహనాల వేగాన్ని తగ్గించడంతో పాటు ప్రమాదకరమైన ప్రాంతాల్లో జాగ్రత్తగా నడిపేందుకు అవకాశం ఉంటుంది.ఈ సర్వీస్‌ని క్రమంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్, హైవేయాత్ర యాప్, నేషనల్ హైవే ఎమర్జెన్సీ నంబర్ 1033తో అనుసంధానిస్తారు. ఈ ఆటోమేటిక్ అలర్ట్ సిస్టమ్ తొలి దశ ఎంపిక చేసిన ఎన్‌హెచ్‌ఏఐ ప్రాంతీయ కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కానున్నది. ఈ ట్రయల్స్ ప్రమాద ప్రదేశాలను గుర్తించడంతో పాటు వారికి ఎలాంటి హెచ్చరికలు పంపాలో నిర్ణయిస్తారు. ఆ తర్వాత జాతీయ రహదారి నెట్‌వర్క్‌కు విస్తరిస్తారు. ఇప్పటికే ఉన్న అన్ని నిబంధనలు, డేటా ప్రొటెక్షన్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉంటుందని హైవేస్ అథారిటీ స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇతర టెలికాం కంపెనీలు కూడా ఈ వ్యవస్థలో చేర్చనున్నారు. ఎన్‌హెచ్‌ఏఐ, జియో మధ్య ఈ ఎంవోయూ జాతీయ రహదారులపై ప్రయాణాన్ని సురక్షితంగా మార్చే దిశగా కీలకమైన ముందడుగని.. ఇకపై ఎలాంటి అదనపు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేకుండానే ఆయా రోడ్లపై డ్రైవర్లు రియల్ టైమ్ ద్వారా హెచ్చరికలను అందుకోనున్నారు. దాంతో ప్రమాదాలు తగ్గుతాయని భావిస్తున్నారు.

## ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారు

- **సిఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**



**హైదరాబాద్ డిసెంబర్ 2 (నగరనిజం న్యూస్ ):** తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వకపోతే.. బిజెపిని భూస్థాపితం చేస్తామని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజమే రేవంత్ రెడ్డి సర్కార్‌ను భూస్థాపితం చేస్తుందని అన్నారు. ఇప్పటివరకూ కేంద్రం ఏ సిటీకి నిధులు ఆపలేదని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఎవరిని అడిగి కడుతున్నారని ప్రశ్నించారు. ఇక నేషనల్ హెరాల్డ్ కేసు గురించి రామ చందర్‌రావు మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ భూముల లెక్కలు ఎవరికీ తెలియదని, సుప్రీం కోర్టు తీర్పు ద్వారానే ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చిందని అన్నారు. డిజిటల్ ఇండియాలో అనేక మార్పులు జరుగుతాయని తెలిపారు. సంచార్ సాథీ కూడా డిజిటల్ ఇండియాలో భాగమే అని.. ఏ యాప్ తెచ్చినా అది ప్రజల సంక్షేమం కోసమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్.. బిజెపిపై తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

## విద్యార్థుల మాక్ పోలింగ్ కార్యక్రమం



- **పాల్గొన్న సీఐ నరసయ్య**

**షాద్ నగర్, 1 డిసెంబర్ (నగర నిజం) :** కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అంగూర్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మాదిరి ఎన్నికల నిర్వహణ (మాక్ పోలింగ్) కార్యక్రమాన్ని పాఠశాల బృందం నిర్వహించింది. ఈ మేరకు కొత్తూరు మండల విద్యాధికారి అంగూర్ నాయక్ ఒక ప్రకటనలో వివరాలు తెలిపారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల విధివిధానాలపై విద్యార్థులకు విద్యార్థి దశలోనే అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బాలురు ప్రతినిధి, బాలికల ప్రతినిధి పదవులకు ఈ ఎన్నికలు నిర్వహించారు. ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారిగా పదవ తరగతి విద్యార్థి కే. కార్తీక్, ఏఆర్ఓగా పదవ తరగతి విద్యార్థిని అనూష వ్యవహరించారు.మాక్ పోలింగ్‌లో కే. కార్తీక్ హెడ్బాయ్ గా, కే. గీత (తొమ్మిదో తరగతి) హెడ్ గర్ల్ గా విజయం సాధించారు. వారికి పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తూరు మండల ఎంపీడీవో డాక్టర్ అరుణ?తి, మండల ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసయ్య హాజరయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు. ఎన్నికల నిర్వహణ పరిశీలకురాలిగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని శిరీష వ్యవహరిం చారు.కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రవికుమార్, భగవంతు, శ్రీనివాస్ రాజు, సిహెచ్. సుజాత, పిడి. నవనీతతో పాటు ఇతర ఉపాధ్యాయులు, స్థానిక యువతీ యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఎన్నికైన విద్యార్థులను అభినందించారు.

## చెట్ల గౌరవం అభివృద్ధికి అంకితభావంతో పట్లూరి ఉప్పల మంగమ్మ ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు



**మెదక్ బ్యూరో, నగర నిజం:** చెట్ల గౌరవం గ్రామ సర్పంచ్ పదవికి పట్లూరి ఉప్పల మంగమ్మ ప్రభాకర్ రెడ్డి ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ వ్యాప్తంగా భారీ స్పందన లభించింది. మహిళలు, పెద్దలు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చి అభ్యర్థిని ఆశీర్వదించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.నామినేషన్ అనంతరం మాట్లాడిన ఉప్పల మంగమ్మ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, చెట్ల గౌరవం గ్రామ ప్రజలకు తన శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. గ్రామంలోని ప్రతి మహిళ, ప్రతి పెద్ద మనిషి, ప్రతి యువకుడు ఇచ్చిన ప్రేమాభిమానాలు తనకు పెద్ద బలం అని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగాన్ని వదిలి గ్రామ సేవ కోసం ముందుకు రావడం యాదృచ్ఛికం కాదని, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో గ్రామానికి అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని ప్రాధాన్యతగా తీసుకుని అమలు చేస్తానని ఆమె పేర్కొన్నారు. తాగునీటి సమస్య, కాల్వల నిర్మాణం, రహదారి అభివృద్ధి, విద్యార్థుల కోసం సహాయక కార్యక్రమాలు, మహిళల స్వయం ఉపాధి



## మనోహరాబాద్‌లో తొలి నామినేషన్ పరికిబండలో ఠాకూర్ రాజ్‌కుమారి సర్పంచ్ బరిలో



మెదక్ బ్యూరో:నగర నిజం: మనోహరాబాద్ మండలంలో మొదటి సర్పంచ్ నామినేషన్ పరికిబండ గ్రామం నుంచి దాఖలైంది. ఠాకూర్ రాజ్ కుమారి సర్పంచ్ అభ్యర్థిగా, ఆమె కుమారుడు సోను ఠాగూర్ వార్డ్ మెంబర్‌గా నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గాంధీ, కొమురెల్లి, డప్పు సాయిలు, తూముకుంట శ్రీశైలం, తూముకుంట ప్రవీణ్, బుర్రి బాబు తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిపేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాకలు



మెదక్ బ్యూరో: నగర నిజం: మనోహరాబాద్: మండల పరిధిలోని లింగారెడ్డిపేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాకలు చేస్తున్న శివగోని పెంటా గౌడ్.

## ప్రశాంతంగా సర్పంచుల వార్డు సభ్యుల నామినేషన్లు ముగింపు...

- మండల అభివృద్ధి అధికారి సంధ్య...
- నేడు నామినేషన్ల పరిశీలన కొనసాగింపు..



**మొయినాబాద్,02 డిసెంబర్ (నగర నిజం):** మండలంలోని 19 గ్రామ పంచాయతీలు 166 వార్డు సభ్యులు నామినేషన్లు పోలీసుల గట్టి భద్రతల మధ్య ప్రశాంతంగా సాగుతున్నాయని మండల అభివృద్ధి అధికారి సంధ్య తెలిపారు మంగళవారము రెండో ఫేస్ 19 గ్రామ పంచాయతీలలో సర్పంచ్లకు నామినేషన్లు వేశారని 166 వార్డు సభ్యులకు గాను ఇంతమంది నామినేషన్లు దాఖలు చేశారని ఆమె తెలిపారు మండలంలోని భద్రత దృష్ట్యా ఐదు క్లస్టర్ గా విభజించి ఎన్నికల నామినేషన్లు కొనసాగిస్తున్నట్లు ఆమె వివరించారు ఒకటవ క్లస్టర్ కింద కనకమామిడి అప్ప రెడ్డిగూడెం కేతిరెడ్డిపల్లి రెండవ క్లస్టర్ గా చిన్న మంగళారం మేడిపల్లి కొత్తూరు కూడా ఎలుక కూడా మూడవ క్లస్టర్ గా చందానగర్ రెడ్డిపల్లి మోత్కుపల్లి నాలుగవ క్లస్టర్ గా శ్రీ రామ్ నగర్ వెంకటాపూర్ నక్కలపల్లి తోలుకట్ట గ్రామాలు ఉన్నాయని ఆమె వివరించారు చివరిగా 5వ క్లస్టర్ బాకారం నాగిరెడ్డి కూడా ఖాసింహౌలి అమలాపురం గ్రామాలలో ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి పోలీసుల సహకారంతో తమ సిబ్బందితో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టుతున్నమని వివరించారు..

# జవహర్ నగర్..డంప్ యార్డు పై ఈటల ఆగ్రహం





**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 02:**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని జవహర్ నగర్ డంప్ యార్డ్ ను బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ పరిశీలించారు. జనావాసాలు లేని రోజుల్లో ఈ ప్రాంతం లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారని, అప్పట్లో 300 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది 10 వేల మెట్రిక్ టన్నుల కు చేరడం తీవ్రమైన ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు .దమ్మాయిగూడ జవహర్ నారపల్లి ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు ఈ డంపింగ్ యార్డ్ దుర్వాసనతో శ్వాసకోశ వ్యాధులు, కలుషిత నీటితో అనేక జబ్బులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఇక్కడి పేద ప్రజలు తమ సంపాదన మొత్తం హాస్పిటల్ ఖర్చులకే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఈటల అన్నారు. వాసన కాలుష్యం నీటి కలుష్యం కారణంగా పిల్లలు పుట్టడం లేదని ప్రజలు వాపోతున్నారన్న విషయాన్ని కూడా ఆయన ప్రస్తావిం చారు.బీజేపీ పోరాటంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశా లు జారీ చేసినా, ప్రభుత్వం 2017 లో నగరం నాలుగు మూలలా డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అఫిడవి ట్ ఇచ్చి కూడా ఇప్పటివరకు ఏ చర్యా తీసుకోలేదని విమ ర్శించారు. 2021 22 25 సంవత్సరాల్లో గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకో లేదని తీవ్రంగా మండిపడ్డారు.చెత్త లారీలు కప్పు లేకుండా తిరగడమే ప్రజలపై చెత్త పడే పరిస్థితికి దారితీస్తోందని, గ్రామస్థులు ఆక్సిడెంట్లతో ప్రాణాలు కోల్పోతున్నారని, అడ్డుకునే ప్రజలపై డ్రైవర్లతో దాడులు కూడా చేయి స్తున్నారని ఈటల ఆరోపించారు. శంకర్ అనే యువకు డిపై చేసిన దాడిని ఆయన ఖండించారు.జవహర్ నగర్ గుండ్ల చెరువునుండి ఎదులాబాద్ చెరువు వరకు చెరువులు కలుషితం అయ్యాయని, ఇది మూసీ కెమికల్ కలుష్యంకంటే ప్రమాదకరమని హెచ్చరించారు. భూగర్భ జలాలు విషపూరితం కావడం అత్యంత ఆందోళనకరమని అన్నారు.“ఒకే చోట చెత్త వేయొద్దు. సమస్య పరిష్కారం చేయకపోతే బీజేపీ ఊరుకోదు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఇక్కడి ప్రజలతో భారీ ఉద్యమం మొద లు పెడతాం” అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. గతంలో ఇక్కడ ఎంపీ గా పనిచేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయినా సమస్య పరిష్కారం కాలేదని చెప్పారు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పులను పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటామని ఈటల తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.





## మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి ఆహ్వానం

**షాద్ నగర్, 2 డిసెంబర్ (నగర నిజం) :** షాద్ నగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిమామిడి రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ బృందావని కాలనీలో నిర్వహిస్తున్న మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి, ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో నాగరాజు, గ్రంథాలయ డైరెక్టర్ రాజేష్ లడ్డు, లడ్డు సాయి తదితరులు పాల్గొన్నారు.





# హ్యాట్రిక్ ఎమ్మెల్యే వైఫల్యం: శ్మశానవాటిక అభివృద్ధి పేరుతో మోసం?





- కుత్బుల్లాపూర్‌లో ఆకుల సతీష్ టీం పర్యటనలో

### వెలుగులోకి వచ్చిన నిర్లక్ష్యం

**కుత్బుల్లాపూర్, నవంబర్ 26 (నగర నిజం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132వ జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం–అయోధ్యనగర్‌కు ఆనుకుని ఉన్న హిందూ శ్మశానవాటికలో మౌలిక సదుపాయాల లేమి తీవ్రంగా ఉందని ఆకుల సతీష్ – టీం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు వారు శ్మశానవాటికను పర్యటించి అక్కడి దయనీయ పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.పర్యటనలో వెలు గులోకి వచ్చిన అంశాలు ఆందోళనకరంగా ఉన్నాయి.శ్మశానవాటికలో తాగునీటి సౌకర్యం లేదు.బాత్రూమ్‌లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మొత్తం ప్రాంగణం అడవిలా చెట్లు, పొదలతో నిండిపోయి ఉంది.గతంలో ఎమ్మెల్యే 42 లక్షల రూపాయలు ఖర్చు పెట్టి అభివృద్ధి చేశామని చెప్పినా, ఎటువంటి అభివృద్ధి కూడా కనిపించడంలేదు.కాంపౌండ్‌వాల్‌ను కూడా పాత గోడపైనే కట్టి పనులు పూర్తి చేసినట్టు చూపించి బిల్లులు వేసిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం బహిర్గతమైంది.ఈ పరిస్థితిపై ఆకుల సతీష్–నల్లా జైశంకర్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని చెప్పుకునే నాయకుడి స్వగ్రామంలోనే శ్మశానవాటిక ఈ దుస్థితిలో ఉండటం దారుణం, ప్రజలకు అవమానం” అని వ్యాఖ్యానించారు.వినతి పత్రం సమర్పణ:రేపు డీ.సీ. నరసింహని కలిసి శ్మశానవాటిక అభివృద్ధికి అత్యవసరంగా నిధులు మంజూరు చేయాలని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.

**కొత్త కమిటీ ఏర్పాటు అభ్యర్థన:**గ్రామ పెద్దలు, స్థానిక యువతతో కలిసి కొత్త కమిటీ ఏర్పాటు చేసి, వారి సూచనల మేరకు శ్మశానవాటిక అభివృద్ధి చేపట్టాలని ఆకుల సతీష్ టీం కోరారు.

**ఎమ్మెల్యేకు హెచ్చరిక:** ప్రజల ప్రాథమిక అవసరాలను కూడా పట్టించుకోకపోవడం, శ్మశానవాటిక అభివృద్ధి పేరుతో తప్పుడు ప్రచారం చేయడం అంగీకారయోగ్యం కాదని ఆకుల సతీష్ హెచ్చరించారు. “ఇకపై కూడా నిర్లక్ష్యం కొనసాగితే స్థానిక ప్రజలతో కలిసి బహిరంగ నిరసనకు దిగుతాం” అని స్పష్టం చేశారు.పాల్గొన్న వారు: పులి బలరాం, వడ్ల లక్మణ్, పున్నా రెడ్డి, అరుణ్, రావు, చందు, భీమ్ రాజు మరియు ఇతరులు ఉన్నారు.





## పెద్ద షాపూర్ వద్ద బుల్లెట్ ఢీకొని మహిళ మృతి






- మృతురాలు దుర్గ (35) గుర్తించిన శంషాబాద్ రూరల్ పోలీసులు
- రోడ్డు దాటుతుండగా ప్రమాదం
- ప్రమాదానికి కారకుడైన బుల్లెట్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన పోలీసులు

**రాజేంద్రనగర్,డిసెంబర్ 2 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ వద్ద ఓ బుల్లెట్ వాహనం బీభత్సం సృష్టించింది. రోడ్డు దాటుతున్న మహిళను బుల్లెట్ వాహనం ఢీకొట్టడంతో దుర్గ (35) అనే మహిళ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ఈ ఘటన శంషాబాద్ పరిధిలోని పెద్ద షాపూర్ వద్ద హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై మంగళవారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ పోలీసుల కథనం ప్రకారం.... మంగళవారం ఉదయం పెద్ద షాపూర్ తండా కు చెందిన దుర్గ (35) అనే మహిళ హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిని దాటేందుకు ప్రయత్నించింది. అయితే ఇంతలో దూసుకొచ్చిన బుల్లెట్ బైకు (నంబర్ టీఎస్ 07, జే డబ్ల్యూ 3708) అదుపుతప్పి పుష్పను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ పుష్ప అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ రూరల్ పోలీసులు..... పుష్ప మృతదేహాన్ని పోస్టుమార్టం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారకుడైన బుల్లెట్ బైక్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

## శంకర్ గిరి తండా సర్పంచ్ అభ్యర్థిగా ధారావత్ సరోజిని నామినేషన్ దాఖలు.

**ఖమ్మం: (నగర నిజం బ్యూరో) డిసెంబర్ 2,**ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం,నేలకొండపల్లి మండలం శంకర్ గిరి తండా పంచాయతీ ఎన్నికల సమయం దగ్గర పడటంతో పాలేరు నియోజకవర్గం మరింత వేడెక్కినాయి ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధారావత్ సరోజిని – దీప్లా నాయక్ మంగళవారం రోజు నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా సరోజినీ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే శంకర్ గిరి తండా ని ఆదర్శ గ్రామముగా తీర్చిదిద్దుతానని గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీర్చి దిద్దుతానని తెలిపారు.



# జీవచ్ఛవం లా వచ్చాడు.... ప్రాణాలతో లేచి ఇంటికి వెళ్ళాడు

- శంషాబాద్ లో లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుల అద్భుతం
- రెండు నెలల క్రితం రాజేంద్రనగర్ లోని ఆరాంఘర్ చౌరస్తా వద్ద కరెంటు స్తంభంపై పనిచేస్తూ కరెంటు షాక్ గురై కింద పడిపోయిన నవాజ్ (18)
- 60 శాతం కాలిన గాయాలతో పాటు ఒళ్లంతా తీవ్ర గాయాలతో కోమాలోకి వెళ్లిన నవాజ్
- నవాజ్ ను బతికించడానికి 2 నెలలపాటు తీవ్రంగా శ్రమించిన డాక్టర్ రామరాజు సారధ్యంలోని వైద్యుల బృందం
- ఆరోగ్యంతో కోల్పోవడంతో లిమ్స్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన నవాజ్
- అద్భుతం సృష్టించి నవాజ్ కు ప్రాణాలు పోసిన లిమ్స్ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపిన యువకుడి కుటుంబ సభ్యులు
- వైద్య చరిత్రలో ఇదో అద్భుతం అని ప్రకటించిన డాక్టర్ రామరాజ్





**రాజేంద్రనగర్,డిసెంబర్ 2 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అద్భుతం సృష్టించారు.కరెంటు షాక్ కు గురై 60 శాతం కాలిన గాయాలతో చావు బతుకుల మధ్యన కొట్టుమిట్టాడుతున్న ఓ యువకుడికి ప్రాణం పోశారు. మరోవైపు కొన ఊపిరితో ఉన్న కొడుకు పై ఆశలు వదులుకున్న కుటుంబ సభ్యులకు పుత్ర బిక్ష పెట్టారు ఆ ఆసుపత్రి వైద్యులు. ఫలితం.... రెండు నెలల పాటు ఆసుపత్రిలో జీవత్సవంలా పడి ఉన్న 18 ఏళ్ల యువకుడు.... ఇప్పుడు పూర్తి ఆరోగ్యంతో కోలుకొని బతుకు జీవుడా అంటూ చిరునవ్వుతో ఇంటి దారి పట్టాడు. కోలుకున్న నవాజ్ ను మంగళవారం నాడు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు లిమ్స్ ఆస్పత్రి వైద్యులు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు అద్భుతం సృష్టించారు. హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ ప్రాంతానికి చెందిన నవాజ్ (18) అనే యువకుడు గత కొంతకాలంగా విద్యుత్ శాఖలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రెండు నెలల క్రితం ఆరాంఘర్ చౌరస్తా వద్ద విధి నిర్వహణలో భాగంగా కరెంటు స్తంభం పై పనిచేస్తున్న నవాజ్.... అనుకోకుండా కరెంటు షాక్ గురయ్యాడు. ఒళ్లంతా 60 శాతం కాలిన గాయాలతో కరెంటు స్తంభం పై నుంచి జారి కింద పడ్డాడు. దీంతో నవాజ్ 60 శాతం కాలిన గాయాల తో పాటు ఒళ్లంతా తీవ్ర గాయాలతో జీవచ్ఛవం లా పడిపోయాడు. దీంతో నవాజ్ కుటుంబ సభ్యులు ఆశలు వదులుకున్నారు. అయినప్పటికీ కొడుకు పై ఉన్న మమకారాన్ని చంపుకోలేక జీవచ్ఛవంలా పడి ఉన్న నవాజ్ ను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో నవాజ్ పై ఆశలు వదులుకున్న కుటుంబ సభ్యులు.... మరో ప్రయత్నంగా రెండు నెలల క్రితం శంషాబాద్ లోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. దీంతో ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న లిమ్స్ ఆసుపత్రి అధినేత డాక్టర్ రామ్ రాజ్, డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ శ్వేత, డాక్టర్ ప్రవీణ్ సారథ్యంలోని క్రిటికల్ కేర్, సర్జికల్ కేర్ టీం నవాజ్ కు మెరుగైన వైద్య చికిత్సలు అందించి ప్రాణం పోశారు. రెండు నెలల పాటు చికిత్స పొందిన నవాజ్.... ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకున్నాడు.ఫలితం.... రెండు నెలల క్రితం కొనఊపిరితో లిమ్స్ ఆస్పత్రిలో చేరిన నవాజ్.... సంపూర్ణంగా కోలుకొని బతుకు జీవుడా అంటూ మంగళవారం నాడు చిరునవ్వుతో ఇంటి దారి పట్టాడు. 60 శాతం కాలిన గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగిని కోలుకునేలా చేసి ప్రాణం పోయడం ఆనందంగా ఉందని లిమ్స్ ఆస్పత్రి అధినేత డాక్టర్ రామరాజు మీడియాకు వెల్లడించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడిని బ్రతికించడానికితనతో పాటు శ్రమించిన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ శ్వేత, డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్ తో పాటు ఆసుపత్రి క్రిటికల్ కేర్, సర్జికల్ టీం బృందానికి డాక్టర్ రామరాజు కృతజ్ఞతలు చెప్పారు. రోగి కుటుంబ సభ్యులు అందించిన సహకారం వల్లనే నవాజ్ ను బతికించగలిగామని ఆయన గర్వంగా ప్రకటించారు. మరోవైపు కోన ఊపిరితో ఉన్న నవాజ్ కు ప్రాణం పోసిన వైద్యులకు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.






## వడ్డెర ఓబన్న విగ్రహం వద్ద ఆందోళన



**నగర నిజం, జవహర్ నగర్, డిసెంబర్ 02:** మేడ్చల్ జిల్లాలోని జవహర్ నగర్ దేవేందర్ నగర్ ప్రాంతంలో గల వడ్డెర ఓబన్న విగ్రహం వద్ద వడ్డెర కులస్థులు ఆందోళనకు దిగారు. చిన్నాపురం ప్రాంతంలో జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్‌పర్సన్ గోగుల సునీత మాట్లాడుతూ, ఆరు నెలల క్రితం బిజెపి నాయకుడు రంగుల శంకర్, వడ్డెర రాము వద్ద రూ 70,000 విలువైన మెటీరియల్ తీసుకున్నప్పటికీ, తిరిగి చెల్లించలేదని పేర్కొన్నారు. డబ్బులు అడిగిన ప్రతి సారి మాటల దాడి చేయడంతో పాటు రామేష్ ను కులం పేరుతో దూషించడం వల్ల పరిస్థితులు ఉద్రిక్తమయ్యాయని తెలిపారు.ఇద్దరి మధ్య ఘర్షణ పెరగడంతో తోపులాట జరిగి, రంగుల శంకర్ కింద పడిపోయి గాయపడిన విషయం వెల్లడైంది. అయితే ఈ ఘటనను పూర్తిగా వక్రీకరించి, బిజెపి అండతో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో రాము, రమేష్ పై తప్పుడు కేసులు నమోదు చేయించారని సునీత ఆరోపించారు.కులం పేరుతో దూషించే హక్కు ఎవరికి లేదని స్పష్టం చేస్తూ, ఎలాంటి లావాదేవీలు ఉన్నా ప్రేమతో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కూలినాలి చేసుకుంటూ కుటుంబాలను పోషించే పేద వడ్డెర కులస్థులపై డబ్బులు ఎగ్గొట్టే పనులు ఒక నాయకుడు చేయడం చాలా దారుణమని హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే న్యాయం చేయాలని, బాధితులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని వడ్డెర కులస్థులు డిమాండ్ చేశారు.

## కేపీహెచ్‌బీ క్రైమ్ టీమ్ అదృశ్యమైన ల్యాప్‌టాప్‌ను గుర్తించి యజమానికి అందజేసింది




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2( నగర నిజం ప్రతినిధి):**కేపీహెచ్‌బీ: కేపీహెచ్‌బీ క్రైమ్ టీమ్ మరొకసారి తమ సమర్థతను చాటుకుంది. ఈ రోజు వారు రూ.80,000 విలువైన లెనోవో ల్యాప్‌టాప్‌ను గుర్తించి దాన్ని నిజమైన యజమానికి తిరిగి అందజేశారు. ఈ ఘటనా తర్వాత యజమాని కుటుంబం సంతోషంతో మురిసిపోవడంతో పాటు, పోలీసులపై విశ్వాసం మరింత బలపడ్డది.క్రైమ్ టీమ్ వివరాల ప్రకారం, ల్యాప్‌టాప్ కొద్దిరోజుల క్రితం అదృశ్యమైందని యజమాని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించి, సాంకేతిక మాధ్యమాలు, సీసీ కెమెరాలు మరియు స్థలవాసుల సమాచారం ద్వారా ట్రేస్ చేశారు. ఫలితంగా, ల్యాప్‌టాప్‌ను సురక్షితంగా గుర్తించి యజమానికి అందజేయడం సఫలమైంది.యజమాని కుటుంబ సభ్యులు, "మన ల్యాప్‌టాప్ తిరిగి వచ్చిందన్న విషయం నిజంగా ఆశ్చర్యంగా మరియు సంతోషంగా ఉంది. కేపీహెచ్‌బీ క్రైమ్ టీమ్ విధులలో ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ఈ ఘటన ద్వారా స్పష్టమైంది" అని అన్నారు.డిప్యూటీ ఇన్స్పెక్టర్ కేపీహెచ్‌బీ తెలిపారు, "ప్రజల భద్రత మరియు వారి విలువైన వస్తువులను రక్షించడం మా ప్రధాన బాధ్యత. ప్రతి కేసును జాగ్రత్తగా, సమయానికి పరిష్కరించడం మా టీమ్ ప్రధాన లక్ష్యం. ప్రజలు పోలీసులపై నమ్మకాన్ని కట్టిపడేలా ప్రయత్నిస్తాము" అని అన్నారు.ఈ ఘటనా ద్వారా కేపీహెచ్‌బీ క్రైమ్ టీమ్ తమ సమర్థతను మళ్లీ ప్రదర్శించింది మరియు ప్రజలలో పోలీసులపై విశ్వాసాన్ని పెంపొందించింది.

# సిద్ధాంతిలో వృద్ధుడి దారుణ హత్య






- సౌడయ్య (65) అనే వృద్ధుడిని బండ రైతు తలపై మోది హత్య చేసిన గుర్తు తెలియని వ్యక్తులు
- అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ప్రకటించిన సీఐ బాలరాజు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆర్.జి.ఐ.ఏ పోలీసులు

**రాజేంద్రనగర్,డిసెంబర్ 2 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు 65 ఏళ్ల వృద్ధుడిని బండరాయితో తలపై మోది అత్యంత కిరాతకంగా హత్య చేశారు. సంచలనం సృష్టించిన ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి బస్తీలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. శంషాబాద్ ఆర్జీఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం ఈ దారుణ హత్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతి బస్తీకి చెందిన హతుడు సౌడయ్య (65), భారతమ్మ దంపతులు సిద్ధాంతిలో నివాసం ఉంటున్నారు. అయితే సోమవారం రాత్రి కూరగాయల విషయంలో భార్యాభర్తల మధ్యన చిన్న గొడవ జరిగింది. దీంతో భారతమ్మ భర్తతో గొడవపడి బస్తీలోని తెలిసిన వారి ఇంటికి వెళ్ళింది. అయితే రాత్రి 10:30 కు ఇంటికి వచ్చిన భారతమ్మ రక్తపు మడుగులో పడి ఉన్న భర్త సౌడయ్యను చూసి ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించింది. భర్త కాలు జారి కిందపడి చనిపోయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేసింది. ఈ మేరకు అందరూ అదే నిజమని భావించి మంగళవారం ఉదయం అంత్యక్రియల కోసం ఏర్పాట్లు చేశారు. అయితే సౌడయ్య కుటుంబంలోని పలువురికి అనుమానం రావడంతో ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సౌడయ్య ఒంటిపై తీవ్రంగా గాయాలు ఉండడం పై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎవరో కావాలని ఉద్దేశ్యపూర్వకంగానే అతన్ని హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.... సౌడయ్య మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఈ కేసులో పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సీఐ బాలరాజు మీడియాకు వెల్లడించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నట్లు ప్రకటించారు.

# మానవ సేవతో చల్లగుల్ల వినయ్ జన్మదిన వేడుక!





- చల్లగుల్ల వినయ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 2 (నగర నిజం ప్రతినిధి):** యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మానవతా స్ఫూర్తితో ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం మయూరి నగర్, మియాపూర్ లోని గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ సభ్యుడు చల్లగుల్ల వినయ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రేమతో, సేవతో నిర్వహించారు. "మానవ సేవే మాధవ సేవ" అనే మహెూన్నత భావనతో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మరియు అనాథ పిల్లలకు రుచికరమైన భోజనం వితరణ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. కేక్ కటింగ్, స్వీట్స్ పంపిణీతో ఆనందాన్ని పంచుకుంటూ వృద్ధులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సమాజంలో ప్రేమ, కరుణ, మానవతా విలువలను విస్తరించడంలో నిరంతరం కృషి చేస్తోందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్, కొందిగారి గోపాల్, వంశీ, గొకినేపల్లి రమేష్, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చల్లగుల్ల వినయ్ పుట్టినరోజును సేవా కార్యక్రమంగా జరపడం అందరికీ ప్రేరణగా నిలిచింది.






# వి6 జర్నలిస్ట్ మంచర్ల నర్సింగ్ రావుకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆపన్న హస్తం

- శంషాబాద్ లోని లిమ్స్ ఆసుపత్రిలో నర్సింగ్ ను పరామర్శించిన కార్పొరేటర్ తోకల, బీజేపీ నేతలు
- జర్నలిస్టు నర్సింగ్ వైద్యం కోసం 50 వేల ఆర్థిక సాయం అందించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
- నర్సింగ్ త్వరగా కోలుకోవాలని తోకల ఆకాంక్ష





**రాజేంద్రనగర్,డిసెంబర్ 2 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో గుండెపోటుకు గురై తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వి6 జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే సభ్యుడు మంచర్ల నర్సింగ్ రావు కు రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆపన్న హస్తం అందించారు. శంషాబాద్ లోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో జర్నలిస్టు నర్సింగ్ రావు ను పరామర్శించిన తోకల శ్రీనివాస్ రెడ్డి.... ఆయన వైద్య సాయం కోసం 50 వేల ఆర్థిక సహాయం అందించారు. నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన వి6 మరియు వెలుగు రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ రావు గత 20 రోజుల క్రితం గుండెపోటుకు గురై తీవ్ర అనారోగ్యంతో బంజారా హిల్స్ లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. తాజాగా స్టార్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న నర్సింగ్ ను ఆయన కుటుంబ సభ్యులు 12 రోజుల క్రితం శంషాబాద్ లోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. ఈ మేర డాక్టర్ రామరాజ్, డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ శ్వేత సారథ్యంలోని వైద్యుల బృందం జర్నలిస్టు నర్సింగ్ కు మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్న డాక్టర్ రామరాజు ప్రకటించారు. వారం రోజుల తర్వాత నర్సింగ్ కాలుకు గ్రాఫ్టింగ్ సర్జరీ చేయాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తోపాటు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేతలు మునగాల రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, రాహుల్, జనార్ధన్ తదితర నేతలు లిమ్స్ ఆస్పత్రిని సందర్శించి జర్నలిస్ట్ నర్సింగ్ ను పరామర్శించారు. విధినిర్వహణలో ఎప్పుడూ హుషారుగా ఉండే జర్నలిస్టు నర్సింగ్ సడన్ గా తీవ్ర అనారోగ్యానికి గురి కావడం పట్ల కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దేవుడి దయతో నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు నర్సింగ్ వైద్య సాయం కోసం 50 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు. ఆ తర్వాత డాక్టర్ రామరాజు తో పాటు డాక్టర్ గోవర్ధన్ రెడ్డి తో సమావేశమైన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.... నర్సింగ్ ఆరోగ్య స్థితిగతులపై ఆరా తీశారు. నర్సింగ్ కు మెరుగైన వైద్యం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





## శ్రీరామ్ నాగర్ కాలనీ మిస్సింగ్ ఘటన -జవహర్ నగర్



**నగర నిజం, శ్రీరామ్ నగర్ కాలనీ, డిసెంబర్ 2:** శ్రీరామ్ నగర్ కాలనీ బాలాజీ నగర్ కు చెందిన యాట నర్సింగ్ రావు (40) గత కొద్దికాలంగా మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఎలాంటి పని చేయకుండా తన తమ్ముడు యాట దుర్గాప్రసాద్ ఇంట్లోనే ఉంటున్నాడు. డిసెంబర్ 1 ఉదయం 9 గంటల సమయంలో దుర్గాప్రసాద్ పనికి వెళ్లి, నర్సింగ్ రావు ఒక్కడే ఇంట్లో ఉన్నాడు.సాయంత్రం 6 గంటల సమయంలో దుర్గాప్రసాద్ ఇంటికి తిరిగి వచ్చేసరికి నర్సింగ్ రావు కనిపించకపో వడంతో ఆందోళనకు గురయ్యాడు. బంధువుల ఇండ్లలో చుట్టుపక్కల ప్రాంతాలలో ఎక్కడికక్కడ వెతికినా అతని జాడ లభించలేదు. దీంతో తమ్ముడు దుర్గాప్రసాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో, నర్సింగ్ రావు గల్లంతైన ఘటనపై మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీస్ దర్యాప్తు చేపట్టింది.

## ముత్తాపురం కూటమి అభ్యర్థిగా ఏలూరి రామారావు నామినేషన్ దాఖలు



**ఖమ్మం (నగర్ నిజం బ్యూరో) డిసెంబర్ 2,** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముత్తాపురం లో సిపిఎం సిపిఐ టిడిపి బిఆర్ఎస్ బిజెపి బలపరిచిన కూటమి సర్పంచ్ అభ్యర్థిగా ఏలూరి రామారావు నిన్న భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తనకు సర్పంచ్ గా అవకాశం ఇస్తే ముత్తాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు భాగం హేమంతరావు బిజెపి జిల్లా నాయకులు నున్నా రవికుమార్ సిపిఎం బిఆర్ఎస్ టీడీపీ పలు పార్టీల కూటమి నేతలు పాల్గొన్నారు.

## నందిగామ సర్పంచి అభ్యర్థి కొమ్ము కృష్ణ సందేశం



**షాద్ నగర్, 2 డిసెంబర్ (నగర నిజం)** :నందిగామ మండల పరిధిలోని నంది గామ గ్రామపంచాయతీలో జరుగు తున్న సర్పంచి ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొమ్ము కృష్ణ గ్రామ ప్రజలకు ఆత్మీయ వందనలు తెలిపారు. గ్రామస్తులతో తన సందే శాన్ని పంచుకుంటూ,"మీ బిడ్డగా మీ అన్నగా మీ తమ్ముడిగా మీలో ఒకడిగా భావించి, మీ అమూల్యమైన ఓటుతో నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను. మీ నిర్ణయం శిరోధా ర్యం అభివృద్ధే నా నినాదం" అని పేర్కొన్నారు.నందిగామ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి అడుగులోను ప్రజలతో కలిసి పనిచేయడం తన లక్ష్యమని ఆయన తెలిపారు.

## నర్సప్పగూడలో సర్పంచ్ అభ్యర్థి రాణి రవీందర్ ముదిరాజ్ ఇంటింటి ప్రచారం దూకుడు




**షాద్ నగర్, 2 డిసెంబర్ (నగర నిజం)** :నందిగామ మండలంలోని నర్సప్పగూడ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. సర్పంచ్ అభ్యర్థి నీరటి రాణి రవీందర్ ఇంటింటి పర్యటన చేస్తూ గ్రామస్తులను ఆత్మీయంగా పలుకరిస్తున్నారు.ప్రచారంలో మాట్లాడిన రాణి రవీందర్, "మీ బిడ్డగా మీ అన్నగా మీ తమ్ముడిగా మీలో ఒకడిగా భావించి ఆశీర్వదిస్తారని నమ్ముతున్నాను. అభివృద్ధే నా లక్ష్యం" అని పేర్కొన్నారు. నర్సప్పగూడ గ్రామ అభివృద్ధి కోసం ప్రజలతో కలిసి ప్రతి అడుగులోనూ పనిచేయడం తన ప్రధాన ధ్యేయమని తెలిపారు.

## ఈనెల 4న శ్రీ హరి చందనం కవితా సంపుటి ఆవిష్కరణ

**హైదరాబాద్ డిసెంబర్ 2 (నగరనిజం న్యూస్ )**ఈనెల 4న ప్రముఖ రచయిత నేతాజీ రచించిన శ్రీ హరిచంద్ర కవితా సంపుటి ఆవిష్కరణ సభ రవీంద్ర భారతి సమావేశం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఎవరు గ్రీన్ యూత్ అసోసియేషన్, మానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తేదీ గురువారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని మానస ఆర్ట్స్ థియేటర్స్ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్ర రావు తెలిపారు .నేటి నిజం పత్రిక సంపాదకులు బైసా దేవదాసు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రంధాన్ని ఆవిష్కరిస్తారు అని తెలిపారు. డాక్టర్ మసన చిన్నప్ప డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి యాదగిరిగా పాల్గొంటున్నట్లు తెలిపారు.

## చెట్ల గౌరవం అభివృద్ధికి అంకితభావంతో పట్లూరి ఉప్పల మంగమ్మ ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలు

మొదటి పేజీ తరువాయి

కేంద్రాల ఏర్పాటులో ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా గ్రామానికి అండగా నిలిచి సేవా కార్యక్రమాలు చేస్తున్నానని, ఆ అనుభవంతోనే గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలనని ధీమా వ్యక్తం చేశారు.నామినేషన్ కార్యక్రమానికి గ్రామస్థులు 500 నుంచి 800 మందికిపైగా హాజరై తమ మద్దతును ప్రకటించడం ఆమెకు ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆభిలాషలు తెలుసుకుంటానని, ఎన్నికల్లో తమ మద్దతుతో గెలిస్తే చెట్ల గౌరవాన్ని ఒక ఆదర్శ గ్రామంగా మారుస్తానని ఉప్పల మంగమ్మ ప్రభాకర్ రెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, నాయకులు మాట్లాడుతూ, గ్రామానికి సేవ చేయాలనే నిజమైన అభిలాష ఉన్న వ్యక్తిగా ఆమెను ప్రశంసించారు. గ్రామం అభివృద్ధి పట్ల ఆమె చూపుతున్న కృతనిశ్చయం ప్రజల్లో నమ్మకాన్ని పెంచిందని పలువురు అభిప్రాయపడ్డారు.నామినేషన్ కార్యక్రమంలో ఉప్పలపు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ చినువేలి నరసయ్య, సత్యపాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, దండు సాయిలు, ఉప్పలపు రాజశేఖర్ రెడ్డి, ఉప్పల అక్షిత్ రెడ్డి, ఉప్పల మహబూబ్ రెడ్డి, చిన్నవేలు కిష్టయ్య, భాష బోయిన సత్యనారాయణ, రావిల్లి మధు, జీడి యాదయ్య, ఉప్పల భూపతిరెడ్డి, ఉప్పల రవీందర్ రెడ్డి, దండు మైసయ్య, మేకల దుర్గయ్య, ప్రశాంత్ గౌడ్, బజార్ సంతోష్ గౌడ్, చింతకింది రాజు గౌడ్, పరశురాం గౌడ్, ఉప్పలపు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజల్లో ఉత్సాహం కనిపిస్తూ, చెట్ల గౌరవం సర్పంచ్ పదవికి ఈసారి ఆసక్తికర పోటీ నెలకొననున్నట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పట్లూరి ఉప్పల మంగమ్మ ప్రభాకర్ రెడ్డి నామినేషన్ దాఖలుతో గ్రామ రాజకీయ వేడి మరింతగా పెరిగింది.

## ఘనంగా ముగిసిన పిఎం శ్రీ జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్



**నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 2 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** నాగర్ కర్నూల్ జిల్లా లో పీఎంశ్రీ జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ లో కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్ బాలబాలికలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నాగర్ కర్నూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో దాదాపుగా 1500 వందల క్రీడాకారులు గత రెండు రోజులు మంచి ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి విజయవంతంగా స్పోర్ట్స్ మీట్ని నిర్వహించడం జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్లో బాలురు ఖోఖో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూడుకుర్తి ప్రథమ స్థానం ద్వితీయ స్థానం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాబాద్ బాలికల ఖో ఖో పీఎం శ్రీ ఎంజేపి కల్వకుర్తి ప్రథమ స్థానం కేజీబీవీ కోడేరు. కబడ్డీ బాలికలు పి ఎం శ్రీ ఎం జె పి కల్వకుర్తి ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం కేజీబీవీ కోడేరు బాలుల కబడ్డీలో పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీపురం ప్రథమ స్థానం ద్వితీయ స్థానం పీఎం శ్రీ గురుకుల పాఠశాల లింగాల నాశనం వాలీబాల్ బాలురు ప్రథమ స్థానం పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్రాబాద్ ద్వితీయ స్థానం పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబడపల్లి బాలికల వాలీబాల్ ప్రథమ స్థానం పీఎం ఎంజేపి కల్వకుర్తి ద్వితీయ స్థానం గురుకులం అయినోల్. ఈ క్రీడాకారులను జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా రానిచ్చి నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా మంచి ప్రతిభ నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు పేరు తీసుకురావాలని కొనియాడారు. జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ నాగేశ్వరరావు జిల్లా మాజీ సెక్రటరీ పాండు, వెంకటయ్య టోర్నమెంట్ సెక్రెటరీ సామరమేష్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



## సబ్జెక్టు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలి

- డీఈఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 2 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం తెలకపల్లి మండలంలోని తెలకపల్లి, పెద్దపల్లి, ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు పెద్దూరు, పెద్దపల్లి, ఆలేరు ప్రాథమిక పాఠశాలలను డిఈవో రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలల కు హాజరైన విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉన్నత పాఠశాలను సందర్శించి సబ్జెక్టులలో గల సిలబస్ పూర్తిగా అయ్యాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజనం వివరాలపై అడిగి తెలుసుకొని విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ..... విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పదవ తరగతి పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, విద్యార్థుల్లో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని ఉపాధ్యాయులను డిఇఓ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. పదో తరగతి సబ్జెక్టుల్లో సామర్థ్యాలను పరిశీలించి సలహాలు సూచనలు అందజేశారు. మార్చి 16 నుంచి 10వ తరగతి పరీక్షలు ఉన్నందున,మెరుగైన ఫలితాలు సాధించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను సన్నద్ధం చేయాలని, ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని డిఇఓ సూచించారు. విద్యార్థులను పరీక్ష కాలపరిమితిలో సమాధానాలు రాసేలా ప్రతిరోజు కొంత సమయంలో చిన్న చిన్న పరీక్షలు నిర్వహించి సన్నద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం అవసరమైన అన్ని పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించాలని, ప్రతిరోజూ ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE